W W W.EPAPER.MAHADAILY.COM
మహా పత్రిక
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
11-5-2025





## నెల జీతం విరాళంగా ప్రకటించిన ఎమ్మెల్యే పాయం

దేశ రక్షణ కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి దేశ సరిహద్దుల వద్ద ప్రజల ప్రాణాలను కాపాడుతూ ఉగ్ర వాదం నిర్మూలించడంలో వీరోచితంగా పోరాడు తున్న భారత సైన్యానికి మద్దతుగా..భారత సాయుధ బలగాలకు సహకారంగా జాతీయ రక్షణ నిధికి తన వంతు సాయంగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తన నెల జీతాన్ని విరాళంగా ఇస్తున్నట్లు ప్రకటించారు.



03

## 3 రోజులలో మస్తానీకుంటకు నీరు విడుదల

మంచుకొండ ఎత్తిపోతల పథకం ద్వారా మూడు రోజులలో మస్తానీ కుంటకు నీరు విడుదల చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం మంత్రి రఘునాథపాలెం మండలం గడ్డికుంట తండా వద్ద గల గ్రావిటీ 5 కేనాల్, బావోజితండా వద్ద గల రేగులకుంట చెరువు సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మంచుకొండ ఎత్తిపోతల పథకం ట్రయల్ రన్ ద్వారా చెరువులకు నీటి విడుదల చేపడుతున్నామని తెలిపారు.



03

## రైల్వే స్టేషన్‌ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీ

కొత్తగూడెం రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు నతనడక నడుస్తున్నాయని త్వరగా పూర్తి చేయాలని పనుల్లో నాణ్యత పాటించాలని ప్రజలకి , రైల్వే ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా రైల్వే స్టేషన్ లో అన్ని రకాల సౌకర్యాలతో రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను పూర్తి చేయాలని సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు ఇచ్చారు. శనివారం కొత్తగూడెం పర్యటనలో భాగంగా రైల్వే స్టేషన్ ని ఎంపీ రఘురామిరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు.



02

# విద్యుత్ ప్రాజెక్టులతో అశ్వారావుపేటకు వెలుగులు

- 20 కోట్లతో 33/11 కెవి సబ్ స్టేషన్లకు శంకుస్థాపన
- 24.46 కోట్లతో 33 కెవి ఫీచర్ల ఏర్పాటుకు భూమిపూజ
- ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో ప్రారంభం

అశ్వారావుపేట, మహా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో విద్యుత్ సౌకర్యాల బలోపేతానికి కాంగ్రెస్ ప్రభుత్వం శంకుస్థాపన చేసింది. ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శనివారం అశ్వారావుపేట పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ ఆవరణలో 20 కోట్ల రూపాయలతో 33/11 కెవి సబ్‌స్టేషన్ల నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. అదేవిధంగా 24.46 కోట్ల రూపాయలతో 33 కెవి ఫీచర్ల ఏర్పాటు పనులకు కూడా శ్రీకారం చుట్టారు.

FOLLOW: @ANNTELUGU
11-5-2025
WWW.EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# విద్యుత్ ప్రాజెక్టులతో అశ్వారావుపేటకు వెలుగులు

- 20 కోట్లతో 33/11 కెవి సబ్ స్టేషన్లకు శంకుస్థాపన
- 24.46 కోట్లతో 33 కెవి ఫీచర్ల ఏర్పాటుకు భూమిపూజ.
- ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో ప్రారంభం



**అశ్వారావుపేట, మే 10, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో విద్యుత్ సౌకర్యాల బలోపేతానికి కాంగ్రెస్ ప్రభుత్వం శంకుస్థాపన చేసింది. ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శనివారం అశ్వారావుపేట పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ ఆవరణలో 20 కోట్ల రూపాయలతో 33/11 కెవి సబ్‌స్టేషన్ల నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. అదేవిధంగా 24.46 కోట్ల రూపాయలతో 33 కెవి ఫీచర్ల ఏర్పాటు పనులకు కూడా శ్రీకారం చుట్టారు. మంత్రులు మాట్లాడుతూ అశ్వారావుపేట ప్రాంతం గతంలో అభివృద్ధి పరంగా వెనుకబడినదని, ఇప్పుడు అన్ని రంగాల్లో పురోగతి సాధించే లక్ష్యంతో విద్యుత్ సౌకర్యాలను మెరుగుపరుస్తున్నామని పేర్కొన్నారు. వైఎస్సార్ హయాంలో ప్రతీ గ్రామానికి నాణ్యమైన కరెంట్ అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధ జయంతి సభను జయప్రదం చేయండి



**ఖమ్మం సిటీ, మహా:** ఖానాపురం హవేలీ టీ వి.రాజు అధ్యక్షతన పూలే అంబేద్కర్ అధ్యయన వేదికలో మే 12న నేలకొండపల్లిలోని బౌద్ధ స్తూపం నందు బౌద్ధ జయంతిని జరపాలని సమావేశం పూలే అంబేద్కర్ అధ్యయన వేదిక సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా బీసీ జేఏసీ నాయకులు పాల్వంచ రామారావు మాట్లాడుతూ ఖమ్మం పట్టణమునందు బౌద్ధ స్తూపం ఉండటం అనేది ఖమ్మం జిల్లాకే గొప్ప చరిత్ర అని ఆ చరిత్రను ఈ ప్రాంత ప్రజలకు తెలియపరచటంలో ఈ జిల్లా అధికార రాజకీయ యంత్రాంగం ఫెయిల్ అయిందని . ఇకనైనా నేలకొండపల్లిలోని బౌద్ధ స్థూపాన్ని టూరిస్ట్ ప్లేస్ గా తీర్చిదిద్దాలని తద్వారా ప్రజలకు బుద్ధుని చరిత్ర తెలుస్తుందని అన్నారు . బహుజన పొలిటికల్ సెంటర్ రాష్ట్ర నాయకులు పొడకండి రాంబాబు మాట్లాడుతూ బుద్ధుడు అష్టంగా మార్గాన్ని ఈ దేశం విస్మరించబట్టే బుద్ధుడి జ్ఞానాన్ని ప్రజలకు అందించకపోబట్టే ఇంకా ఈ దేశంలో అసమానతలు కొనసాగుతున్నాయని ఈ దేశంలో పుట్టిన బుద్ధుణ్ణి ఈ దేశం నుండి తరిమి కొట్టడం వల్లనే ఈ దేశంలో హింస కొనసాగుతుందని అన్నారు . బుద్ధుడిని అడుగుజాడల్లో నడిచే దేశాలు శాంతిని కోరుకుంటున్నాయని అన్నారు . ఇకనైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని నెలకొండపల్లిలో బౌద్ధ స్తూపాన్ని ప్రపంచానికి చాటి చెప్పేలా తీర్చిదిద్దాలని అన్నారు . ఈ కార్యక్రమంలో బౌద్ధ నాయకులు రామకృష్ణ , బీసీ జేఏసీ నాయకులు చిట్టోజు రమేష్ , జి కోటేశ్వరరావు , ఎలగందుల రాధాకృష్ణ తదిరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ యువతికి ఓయూ నుంచి డాక్టరేట్



**మహా భద్రాచలం:** భద్రాచలానికి చెందిన ఈసం జ్యోతిర్మయికి ఉస్మానియా యూనివ ర్సిటీ నుంచి డాక్టరేట్ లభించింది. భౌతిక శాస్త్రంలో ఆమె సమర్పించిన పరిశోధనాత్మక గ్రంథానికి డాక్టరేట్ ప్రకటించారు.జిల్లాలో ఫిజిక్స్ నందు పి హెచ్ డి చేసి డాక్టరేట్ పొందిన మొట్టమొదటి వ్యక్తిగా జ్యోతిర్మయి రికార్డు సాధించారు. మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య కుమార్తె అనురాధ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పి హెచ్ డి (ఆర్ట్స్) పూర్తి చేసిన మొదటి ఆదివాసీ మహిళ కాగా, భౌతిక శాస్త్రంలో డాక్టరేట్ సాధించిన ఆదివాసీగా జ్యోతిర్మయి రికార్డు సృ ష్టించారు. ఆమె తండ్రి అనంతయ్య భద్రాచలం పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తున్నారు.జ్యోతిర్మయి కి ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.


## ప్రాంగణ నియామకాల్లో విద్యార్థుల ఎంపిక



**ఖమ్మం సిటీ, మహా:** ప్రముఖ ఐ.టి. రంగ సంస్థ జెన్ట్రీ ల్యాబ్స్, స్మార్ట్ బ్రైన్స్ కు తమ కళాశాలకు చెందిన 16 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. గత వారం నిర్వహించిన ప్రాంగణ నియామకాలకు గాను శనివారం ఆఫర్ లెటర్స్ అందుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ కృత్రిమ మేధస్సు ప్రపంచ గతిని శాసించే స్థాయిలో ఉందని, ఐ.టి. రంగ నిపుణులకు మంచి ఆదరణ ఉందని అభిప్రాయ పడ్డారు. ఎంపికైన విద్యార్థులు నిరంతరం నైపుణ్యాభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపికలు నిర్వహించిన జెన్ ల్యాబ్స్ హెచ్.ఆర్. పి. నరేంద్ర తో పాటు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, డా? జె. రవీంద్రబాబు, డాఎం యన్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రక్షణ నిధికి ... నెల జీతం విరాళంగా ప్రకటించిన ఎమ్మెల్యే పాయం

**మణుగూరు,మహా:** దేశ రక్షణ కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి దేశ సరిహద్దుల వద్ద ప్రజల ప్రాణాలను కాపాడుతూ ఉగ్రవాదం నిర్మూలించడంలో వీరోచితంగా పోరాడుతున్న భారత సైన్యానికి మద్దతుగా..భారత సాయుధ బలగాలకు సహకారంగా జాతీయ రక్షణ నిధికి తన వంతు సాయంగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తన నెల జీతాన్ని విరాళంగా ఇస్తున్నట్లు ప్రకటించారు.






## కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయాలి

**మణుగూరు,మహా:** పలు ప్రభుత్వ,ప్రైవేట్ రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయాలని సిఐటియు జిల్లా నాయకులు సత్రపల్లి సాంబశివరావు డిమాండ్ చేశారు. శనివారం కార్మికులు పనిచేసే పని వద్దకు వెళ్లి వారితో మాట్లాడుతూ.. సమ్మె నోటీసులు యాజమాన్యాలకు అందజేశారు.మే 20న కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిగే సమ్మెకు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేకమైన విధానాలను అవలంబిస్తున్నదని ప్రజలను కార్మికులు అనేక సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాసి పెట్టుబడిదారులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చిందని వెంటనే లేబర్ కోడ్ లను విరమించుకోవాలన్నారు.దేశం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని.ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ చేస్తున్న మే 20 సార్వత్రిక సమ్మెను పారిశ్రామిక కార్మికులు అసంఘటిత కార్మికులు రైతాంగము వ్యవసాయ కూలీలు సమస్త పేద ప్రజానీకం పాల్గొని జయప్రదం చేయాలనికోరారు. కార్యక్రమంలో హేమంత్ రావ్,బిటిపిఎస్ సంఘం ఉపాధ్యక్షులు ఎగ్గడి రవి బిక్షపతి,శ్రీను,రమేష్,లారీ అసోసియేషన్ డ్రైవర్స్ యూనియన్ ప్రెసిడెంట్ సాంబయ్య,సతీష్,హోండా హీరో షోరూం కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ విజవంతం కావాలి



**మహా భద్రాచలం:** ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలని,భారతదేశం సుభిక్షంగా ఉండాలని శ్రీ సీతారామ చంద్ర స్వామివారిని కోరుకుంటూ రామాలయంలో అర్చకులు, ఉద్యోగులు గోశాల వద్ద పూజా కార్యక్రమం నిర్వహించారు.అనంతరం హోమం చేశారు.

## సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం



**ఖమ్మం సిటీ, మహా:** కే సీ దాస్ స్మారక సేవా సంస్థ , హైదరాబాద్ కు ఆధ్యాత్మిక అనుబంధ సంస్థ అయిన సనాతన ధర్మ వారధి వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ కల్వకొలను శ్రీ రామ చంద్రమూర్తి నిర్దేశంలో విశ్వ శాంతి కోసం , సనాతన ధర్మ పరిరక్షణ కోసం , భారత దేశ సర్వ సైనిక విజయ ప్రాప్యర్థం తలపెట్టిన కోటి హనుమాన్ చాలీసా పారాయణం లో భాగంగా శనివారం వైరా రోడ్డు నందు గల కోణార్క్ ఏసి ఫంక్షన్ హాల్ లో సుమారు 650 మంది భక్తులచే సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం 108 సార్లు అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగినది . ఈ కార్యక్రమం సనాతన ధర్మ వారధి సంస్థ ఆధ్వర్యంలో మరియు భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఖమ్మం జిల్లా సత్యసాయి సేవా సంస్థల సహకారంతో అత్యంత అద్భుతంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో సనాతన ధర్మ వారిధి సంస్థ ప్రతినిధులు డా? గోటేటి శశి కిరణ్ , డా? పసుమర్తి శ్రీనివాస్ , శివరాజు వెంకట సత్యనారాయణ , కందిబండ రమా మనోహర్ రావు , కందిబండ ప్రసాద్ మరియు ఖమ్మం జిల్లా సత్యసాయి సేవా సంస్థల అధ్యక్షుడు దమ్మాలపాటి సుధాకర్ , ఖమ్మం సత్యసాయి సంస్థ కన్వీనర్ అలస్యం నరసింహారావు , గన్నవరపు ఆదినారాయణ , కోణార్క్ రెస్టారెంట్ అధినేత శ్రీ ప్రతాపని నరసింహారావు శైలజ దంపతులు , శ్రీ సాయి భజన మండలి అధ్యక్షులు గన్నవరపు నాగేశ్వరరావు , ప్రముఖులు దేవకి వాసుదేవరావు దంపతులు , బోనాల రామకృష్ణ , వేములపల్లి వెంకటేశ్వరరావు , ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ , ఖమ్మం ఎసిపి మహమూద్ , ఖమ్మం నగరం ట్రాఫిక్ సిఐలు సాంబశివ రావు , శేరి రాము తదితరులు పాల్గొన్నారు .

## కొత్తగూడెం రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు
## ఇంకెప్పుడు పూర్తి చేస్తారు..?



**కొత్తగూడెం, మహా:** భద్రాచలం రోడ్డు ( కొత్తగూడెం) రైల్వే స్టేషన్ పనులు పూర్తి చేయడంలో జరుగుతున్న జాప్యంపై ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. శనివారం ఆయన ఈ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. అనుకున్న సమయంలో పనులు జరగకపోవడం వల్ల ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని రైల్వే ఉన్నతాధికారులకు ఫోన్ చేసి.. వారి దృష్టికి తీసుకెళ్లారు. కాంట్రాక్టర్ తో మాట్లాడి.. పనులు ఎందుకు ఆలస్యం అవుతున్నాయని ప్రశ్నించారు. ఇకనైనా.. త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఎంపీ వెంట మాజీ జడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, యూత్ కాంగ్రెస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, ఊకంటి గోపాల్ రావు, మాజీ ఏఎంసి చైర్మన్ రాంబాబు మరియు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికులకు అండగా నిలుస్తాం



**కొత్తగూడెం, మహా:** నల్ల బంగారం వెలికితీస్తూ.. శ్రమిస్తున్న సింగరేణి కార్మికులకు అండగా నిలుస్తామని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి అభయమిచ్చారు. శనివారం కొత్తగూడెం లోని సింగరేణి ప్రధాన కార్యాలయానికి వెళ్లి.. ఆ సంస్థ డైరెక్టర్ (పా) కే. వెంకటేశ్వర్లు, జీఎం, ఇతర ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో వైద్యుల కొరత లేకుండా చూడాలని, కార్మికులకు విధి నిర్వహణలో ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ప్రభుత్వ పరంగా సింగరేణికి పూర్తి సహకారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో.. కాంగ్రెస్ జిల్లా నాయకులు, ఐఎన్టీయూసీ నాయకులు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 3 రోజులలో మస్తానీకుంటకు నీరు విడుదల

## మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించిన మంత్రి తుమ్మల



**ఖమ్మం,మహా:** మంచుకొండ ఎత్తిపోతల పథకం ద్వారా మూడు రోజులలో మస్తానీ కుంటకు నీరు విడుదల చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం మంత్రి రఘునాథపాలెం మండలం గడ్డికుంట తండా వద్ద గల గ్రావిటీ 5 కేనాల్, బావోజితండా వద్ద గల రేగులకుంట చెరువు సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మంచుకొండ ఎత్తిపోతల పథకం ట్రయల్ రన్ ద్వారా చెరువులకు నీటి విడుదల చేపడుతున్నామని తెలిపారు. రేగుల కుంట చెరువు నుండి నీరు సర్ ప్లస్ అయి నల్లకుంట చెరువు, మల్లెపల్లికు చేరుకుంటున్నాయని అన్నారు. 3 రోజుల వ్యవధిలో మస్తానీకుంట, మంచుకొండకు నీరు విడుదల చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. రూ. 66.33 కోట్ల ఖర్చుతో మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ చేపట్టామన్నారు. తక్కువ ఖర్చుతో అధికంగా ఆయకట్టు సాగు పనులకు ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తూ, మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని యుద్ధప్రాతిపదికన పూర్తికి చర్యలు తీసుకున్నామన్నారు. ఈ ప్రాజెక్ట్ తో 2400 పైగా ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుందన్నారు. కొత్త పనులను చేపట్టి, ప్రతి ఎకరాకు సాగునీరు అందించే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. రైతుల సహకారంతో పైప్ లైన్ వేయడం పూర్తిచేస్తున్నట్లు, రాబోయే వానాకాలం పంట సీజన్ నుండి మంచుకొండ ఎత్తిపోతల పథకం క్రింద సాగు నీరు సరఫరా చేస్తామని మంత్రి అన్నారు. ఈ పర్యటనలో మంత్రి వెంట జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, ఇరిగేషన్ ఇఇ అనన్య, డిఇ ఝాన్సీ, ఏడిఏ వెంకటేశ్వర రావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే స్టేషన్‌ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీ రఘురామిరెడ్డి



**భద్రాద్రి కొత్తగూడెం, మే 10 (మహా):** కొత్తగూడెం రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు నతనడక నడుస్తున్నాయని త్వరగా పూర్తి చేయాలని పనుల్లో నాణ్యత పాటించాలని ప్రజలకి , రైల్వే ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా రైల్వే స్టేషన్ లో అన్ని రకాల సౌకర్యాలతో రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను పూర్తి చేయాలని సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు ఇచ్చారు. శనివారం కొత్తగూడెం పర్యటనలో భాగంగా రైల్వే స్టేషన్ ని ఎంపీ రఘురామిరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కరోనాలో రద్దు చేసినటువంటి రైళ్లు అన్నింటిని తక్షణం పునరుద్దరణ చేయాలని కోవూరు రైల్వే లైన్ పనులు, డోర్నకల్ టు కొత్తగూడెం వరకు నడుస్తున్న డబ్లింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని, కొత్తగూడెం రైల్వే స్టేషన్లో మూడవ ప్లాట్ఫామ్ ఏర్పాటు చేయాలని, కాకతీయ ట్రైన్ మణుగూరు వరకు పొడిగించి నడిపించాలని, కొత్తగూడెం నుండి తిరుపతికి , షిరిడీకి ప్రత్యేక రైలు నడపాలని, తదితర రైల్వే సమస్యలను సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు మేనేజర్ తో ఫోన్లో మాట్లాడి త్వరగా రైల్వే సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు, ఆళ్ళ మురళి, ఊకంటి గోపాలరావు, సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు డి ఆర్ యు సి సి మెంబర్ వైస్ శ్రీనివాసరెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, ఐఎన్టీయూసీ నాయకులు రజాక్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు విజయ భాయ్, హైమావతి, కేకే శ్రీనివాస్, రావి రాంబాబు, తలువు అనిల్, జయప్రకాష్, బాల ప్రసాద్, సాయి, కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ నాయకులు తైతాలు పాల్గొన్నారు.

# కార్మిక వర్గ మనుగడకి లేబర్ కోడ్‌లు అత్యంత ప్రమాదకరం

- మే 20 దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె తో ప్రభుత్వానికి బుద్ధి చెబుదాం
- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బ్రహ్మచారి, జిల్లా సహాయ కార్యదర్శి వీరన్న, భూక్యా రమేష్
- వివిధ కార్మికుల పని ప్రాంతాల్లో సీఐటీయూ విస్తృత ప్రచారం



**భద్రాద్రి కొత్తగూడెం, మే 10 (మహా):** ప్రజలంతా ప్రాణాలను అర చేతిలో పెట్టుకొని బిక్కు బిక్కుమంటూ కాలం గడుపుతున్న కరోనా సమయంలో 2020 లో పార్లమెంట్ లో ఏకపక్షంగా అప్పటి వరకు అమలులో ఉన్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి,నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మికవర్గ ఉనికే ప్రశ్నార్థకం చేసిందని, నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మే 20 న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె తో కేంద్రం బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బ్రహ్మచారి జిల్లా సహాయ కార్యదర్శి డి వీరన్న భూక్యా రమేష్ పిలుపునిచ్చారు. కార్మికుల భవిష్యత్ కి ప్రమాదకరంగా మారిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని,ఇండస్ట్రీస్,పబ్లిక్ సెక్టార్ లను రక్షణ కోసం జరుగుతున్న మే 20 తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని కొత్తగూడెం పట్టణంలో కార్మికుల పని ప్రాంతాల్లో సీఐటీయూ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కేంద్ర బిజెపి ప్రభుత్వం వంద సంవత్సరాల పాటు కార్మికవర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేయడం అంటే కార్మికవర్గ హక్కులను కార్పొరేట్ వర్గాలకు తాకట్టు పెట్టడం తప్ప మరొకటి కాదని అన్నారు.కార్మికుల పని గంటలను 8 నుండి 12 గంటలకు పెంచడం ద్వారా కార్మికవర్గాన్ని మరింత దోపిడీకి గురి చేసి కార్పొరేట్ శక్తుల సంపదను పెంచుకోవడానికి తప్ప మరొకటి కాదని అన్నారు.1991 నుండి నూతన ఆర్థిక విధానాలను అమలు చేయడం వల్ల దేశం లో తీవ్ర అసమానతలు పెరిగిపోయాయని ఈ విషయాన్ని ఆక్స్ఫామ్ సంస్థ వెల్లడించిందని అన్నారు.దేశం లో పెరుగుతున్న అసమానతలను కేంద్ర బడ్జెట్ కి ముందు ఆర్థిక సర్వే కూడా చెప్పిందన్నారు.మోడీ ప్రభుత్వం అమలు చేసే లేబర్ కోడ్ ల వల్ల కార్మిక హక్కులు హరించి,బానిస రోజులు రాబోతున్నాయని అన్నారు.2020 లో పార్లమెంట్ లో ఆమోదించబడిన లేబర్ కోడ్ లను ఇప్పటి వరకు అమలు కానివ్వకుండా కార్మికవర్గం చేసిన పోరాటాలను చేసిందన్నారు. ప్రపంచ వ్యాపితంగా సరళీకరణ ఆర్థిక విధానాలకు వ్యతిరేఖంగా సమరశీల పోరాటాలు జరుగుతున్నాయని, మనదేశంలో కూడా విద్యుత్ ప్రవేతికరణకి వ్యతిరేఖంగా ఉత్తరప్రదేశ్,మహారాష్ట్ర,బీహార్ వంటి రాష్ట్రాలలో కార్మికులు,ఉద్యోగులు వీరోచిత పోరాటం చేయడం వల్ల అనివార్యంగా ప్రభుత్వాలు దిగి వచ్చాయని అన్నారు. ఎస్మా వంటి చట్టాన్ని ప్రయోగించినా దీనిని లెక్క చేయలేదన్నారు.రద్దు చేసిన 29 కార్మిక చట్టాల్లో అత్యధిక భాగం బ్రిటిష్ కాలం లో వచ్చాయని,సంఘం పెట్టుకునే హక్కు,సమ్మె చేసే హక్కు, ఎనిమిది గంటల పని దినం హక్కు,ఉమ్మడి బేరసారాలు ఆడే హక్కు వంటి చట్టాలన్ని రద్దు ఐపోతున్నాయని అన్నారు.సామాజిక భద్రత అన్నా పిఎఫ్,ఇఎస్ఐ, గ్రాట్యూటి చట్టాల్లో అనేక మార్పులు తెచ్చారని, ఈ మార్పులన్నీ కార్మికులను తీవ్ర అన్యాయానికి గురి చేసేదిగా ఉన్నదని అన్నారు. లేబర్ కోడ్ లలో కార్మిక సమస్యలపై అండ గా యూనియన్ నాయకత్వం ఉండి పోరాటాలు చేస్తే భారత న్యాయ సంహిత చట్టాల ద్వారా అరెస్టు చేసి,కేసు నమోదు చేసి,ఆరు నెలలు జైలు కి పంపాలని, సమ్మె లకి ప్రేరేపించినా, సహకరించిన వారెవరికైనా ఇదే పద్ధతిలో శిక్షలు ఉంటాయని పొందుపరచారన్నారు. ప్రజాస్వామ్య హక్కులను కాలరాసే విధంగా ఉన్న లేబర్ కోడ్ ల రద్దు కోసమే మే 20 న సమ్మె జరుగుతున్నదని అన్నారు. ఈ సమ్మెకు మద్దతుగా సంయుక్త కిసాన్ మోర్చా గ్రామీణ భారత్ బంద్ కి పిలుపు ఇచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా జిల్లా నాయకులు లిక్కి బాలరాజు, నాగకృష్ణ, రామకృష్ణ, రాజేష్ మరియు మున్సిపాలిటీ కార్మికులు, హైర్ బస్సులు, పెట్రోల్ బంకులు, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు, ఆటో కార్మికులు, షాప్ ఎంప్లాయిస్ కార్మికులు, తదితర కార్మికులు పాల్గొన్నారు.



# ఎంపీ వద్దిరాజు కరాటే పోటీల పోస్టర్ ఆవిష్కరణ

**ఖమ్మం - మహా:** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర 30వ జాతీయ స్థాయి కరాటే ఛాంపియన్ షిప్ పోటీల పోస్టర్లను ఆవిష్కరించారు.ఎంపీ రవిచంద్ర తల్లిదండ్రులు వద్దిరాజు నారాయణ-వెంకట నర్సమ్మ గార్ల జ్ఞాపకార్థం సుమన్ షోటోఖాన్ స్పోర్ట్స్ కరాటే-డూ అకాడమీ ఇండియా ఈ పోటీలను నిర్వహిస్తున్నాయి.అకాడమీ జాతీయ అధ్యక్షులు, ఎంపీ రవిచంద్ర సౌజన్యంతో ఈ పోటీలు జరుగుతాయి.ఖమ్మం వర్తక సంఘం భవనం ప్రాంగణంలో వచ్చే నెల (జూన్) ఒకటవ తేదీన ఉదయం 9గంటలకు ఎంపీ వద్దిరాజు, అకాడమీ ఛైర్మన్ ప్రముఖ సినీ హీరో సుమన్ తల్వార్ లు ముఖ్య అతిథులుగా హాజరై ఈ పోటీలను ప్రారంభిస్తారని జల్లెల శ్రీనివాసరావు తెలిపారు.

# పార్టీ సంస్థగత నిర్మాణానికి పాటుపడదాం



**ఖమ్మం - మహా:** భారతీయ జనత పార్టీ సంస్థగత నిర్మాణానికి కార్యకర్తలు సైనికుల్లా పనిచేద్దామని ఆ పార్టీ జిల్లా సంఘటన సంరచన ప్రభారీ పొనుగోడు పాపారావు పిలుపునిచ్చారు. బీజేపీ సంఘటన-సంరచన కార్యక్రమం పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అధ్యక్షతన శనివారం ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి పాపారావు ముఖ్య అతిథిగా హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసారు. దేశంలో బీజేపీ నేతృత్వంలో ఇప్పటికే చారిత్రాత్మక కార్యక్రమాలు జరుగుతున్నాయని, ఆపరేషన్ సిందూర్ అందుకు నిదర్శనం అన్నారు. దేశ అభివృద్ధి కోసం ప్రధాని నరేంద్ర మోడీ సంరచన నిర్వహిస్తున్నారని, ఆయనను ఆదర్శంగా తీసుకొని పార్టీ పటిష్టత కోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని కోరారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలు, మండలాల్లో పార్టీ శ్రేణులు కలిసికట్టుగా పని చేసి నియోజకవర్గ, మండల కమిటీలతో పాటు బూతు లెవల్ కమిటీలను త్వరితగతిన పూర్తి చేయాలని, తద్వారా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈవీ. రమేష్, సన్నే ఉదయ్ ప్రతాప్, ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం లోని అన్ని మండలాల అధ్యక్షులు, ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తుల స్వీకరణ





**బోనకల్, మే-10, మహా:** భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు తహశీల్దార్లు ఏ. పున్నం చందర్, ఆర్. రాంబాబు లు అన్నారు. మంగళవారం బోనకల్ మండలం చిరునోముల, మోటమర్రి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, భూ సమస్యలకు సంబంధించి రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్లు మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతి లో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చన్నారు. భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉంది రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా చిరునోముల గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించి 85, మోటమర్రి గ్రామ రెవెన్యూ సదస్సులో 160 దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులకు అధికారులు రశీదులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు, బోనకల్ మండల ఆర్ఐలు నవీన్, మైథిలి, అధికారులు పాల్గొన్నారు.

# సింగరేణి పాఠశాల కొత్తగూడెం ఎస్ఎస్సి టాపర్ విద్యార్థులను అభినందించిన డైరెక్టర్ పా

**భద్రాద్రి కొత్తగూడెం, మే 10 (మహా):** సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాల కొత్తగూడెంలో చదువుతూ టాపర్ గా, నిలిచిన ఐదుగురు ఎస్ ఎస్ సి విద్యార్థులను సింగరేణి డైరెక్టర్ పా మరియు, సొసైటీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు అభినందించారు. ఈ సందర్భంగా సింగరేణి 9 స్కూల్లో ఎస్ ఎస్ సి చదివిన 500 మంది విద్యార్థులలో, 53 మంది విద్యార్థులకి 500 పైగా మార్కులు సాధించారు, అని సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి జి శ్రీనివాస్ వివరించారు. కుమారి కె అష్మిత సెక్షన్ 2 సింగరేణి పాఠశాలలో అన్ని పాఠశాలల్లో కల్లా అత్యధిక మార్కు సాధించి మొదటి స్థానంలో నిలిచింది అని వివరించడం జరిగింది. కొత్తగూడెం పాఠశాల విద్యార్థులలో షేక్ ఆలియా తన్వీర్, సనా, విశాల్, యువన్ మరియు వర్ధన్ విద్యార్థులను అభినందించారు. వారి ఉన్నత చదువులకు ఆశీర్వదించడం జరిగింది. రాబోయే 2025-2026 ఎకడమిక్ ఇయర్లో సింగరేణి పాఠశాలలో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని అందుకు ప్రణాళిక చేయాలని డైరెక్టర్ పా ఎస్ సి ఇ ఎస్ సెక్రెటరీ ని ఆదేశించడం జరిగింది. పాఠశాలల్లోని బోధన సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని సింగరేణి పాఠశాలలో అత్యుత్తమ విద్య అందించాలని కోరారు. యాజమాన్యం తరుపున సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని సి అండ్ ఎండి బలరాం విద్యకు అత్యుత్తమ ప్రాధాన్యం ఇస్తారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి జి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి కే సునీల్ కుమార్, ఎస్ఫోటు డైరెక్టర్ పా సుశీల్ కుమార్, సింగరేణి కొత్తగూడెం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సాయి సుజాత, సీనియర్ ఉపాధ్యాయుడు డి ప్రతాప్ పూల్ సింగ్ పాల్గొన్నారు



# "పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేదింపు" పై అధికారులకు ఉద్యోగులకు శిక్షణ కార్యక్రమం



**భద్రాద్రి కొత్తగూడెం, మే 10 (మహా):** సింగరేణి డైరక్టర్ (పా) పి పి కే.వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు జిఎం(హెచ్ఆర్డి) జి.రఘుపతి ఆధ్వర్యంలో "పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేదింపు" గురించి అవగాహన కల్పించుట కొరకు కొత్తగూడెం రీజియన్ లోని కార్పొరేట్, కొత్తగూడెం, మణుగూరు మరియు ఇల్లందు ఏరియాల అంతర్గత ఫిర్యాధుల కమిటీ అధికారులకు మరియు సిబ్బందికి శనివారం కొత్తగూడెం సింగరేణి ప్రధాన కార్యాలయ హెచ్ఆర్డి కాన్ఫరెన్స్ హాల్లో హిందూస్థాన్ అకాడమీ ఆఫ్ లా, విశాఖపట్నం ప్రొఫెసర్ వి.పార్వతీశం వారి చే ఒక్క రోజు శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ తరగతులలో శిక్షణ కార్యక్రమంలో హిందూస్థాన్ అకాడమీ ఆఫ్ లా, విశాఖపట్నం ప్రొఫెసర్ వి.పార్వతీశం గారు సెక్షన్4(1) ప్రకారం మహిళలు తమ పని ప్రదేశాలలో ఎదుర్కొనే లైంగిక వేదింపులు నివారణ మరియు పరిష్కారం మొదలుగు అంశాలపై సంబంధించిన అన్ని అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కేస్ స్టడీస్ రూపం లో వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్డి డిజిఎం(పర్సనల్) కేసా నారాయణ రావు, కొత్తగూడెం రీజియన్ లోని అంతర్గత ఫిర్యాధుల కమిటీ అధికారులు మరియు సిబ్బంధి, హెచ్ఆర్డి డిపార్ట్మెంట్ సీనియర్ అసిస్టెంట్ కే.సందీప్ లు పాల్గొన్నారు.



# లంచాల లావాదేవీల్లో ఐటీ కమిషనర్!

- సీబీఐ ట్రాప్ లో ఐదుగురు అరెస్ట్
- 70 లక్షల లంచానికి ప్రతిఫలమేనా అధికార హోదా?
- దేశవ్యాప్తంగా 18 చోట్ల సోదాలు .. భయానక అవినీతి వెలుగు
- పన్ను మినహాయింపుల వెనుక ముడులు.. కమిషనర్‌పై బిగుస్తున్న ఉచ్చు
- అవినీతి వ్యవస్థపై ప్రజల ఆశలు దెబ్బతిన్నాయా?

**ఖమ్మం – మహా:** ఆదాయపు పన్ను శాఖ – దేశ ప్రజల ఆర్థిక న్యాయవ్యవస్థకు మూలస్తంభంగా నిలిచే, విశ్వాసాన్ని మోసే కీలక విభాగం. ఇటువంటి శాఖలో అత్యున్నత స్థాయిలో భ్రష్టాచార తంతం సాగుతోందని తాజా ఘటనలు స్పష్టం చేస్తున్నాయి. మినహాయింపుల విభాగానికి చెందిన ఐటీ కమిషనర్ జీవన్ లాల్ లవిడియా ఆధ్వర్యంలో జరిగిన లంచాల వ్యవహారం, దేశవ్యాప్తంగా ఆదాయపు పన్ను శాఖపై శుద్ధి చర్యల అవసరాన్ని బలంగా వినిపింపజేస్తోంది. సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ చేతిలో చిక్కిన ఐదుగురు – కమిషనర్ సహా మధ్యవర్తులుగా వ్యవహరించిన పలువురు వ్యక్తుల అరెస్టుతో దేశవ్యాప్తంగా ప్రకంపనలు లేవాయి. ఒకేరోజు 18 ప్రాంతాల్లో మెరుపుదాడులు, నగదు, డాక్యుమెంట్ల స్వాధీనం, కోర్టుల ముందు హాజరు – ఇవన్నీ ఒక్క ఘటనలోనే దేశవ్యాప్తంగా పన్ను మాఫియా ఎలా వ్యవస్థను శాసిస్తున్నదనే అంశాన్ని సాక్షాత్కారంగా చూపిస్తున్నాయి. ఈ కేసు కేవలం వ్యక్తిగత అవినీతితో ఆగదు. ఇది ఒక వ్యవస్థాపిత అవినీతి రేఖ – అందులో అధికారుల పాత్ర ఎంత ప్రమాదకరమో విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ప్రజల కష్టార్జిత ఆదాయంపై విధించే పన్నులను కూడా ముడిపెట్టుకొని లాభాలు గడిపే వ్యవస్థను కలుషితం చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవడం, చట్టం ముందు సమానత్వానికి నిదర్శనమవుతోంది.

### ఐటీ శాఖలో భయానక ముడులు - వ్యవస్థ అంతర్లీన అవినీతి

హైదరాబాద్ కేంద్రంగా ఉన్న ఆదాయపు పన్ను మినహాయింపుల విభాగంలో జీవన్ లాల్ లవిదియా అనే సీనియర్ కమిషనర్ అధ్వర్యంలో సాగుతున్న లంచాల వ్యవహారం ఈ దాడుల ద్వారా బహిర్గతమైంది. ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా తీర్పులిచ్చేందుకు అధికార హోదాను వినియోగిస్తూ, లక్షల్లో లంచాలు స్వీకరించడం ఈ వ్యవస్థ ఎంత భ్రష్టు పట్టిందో చూపిస్తోంది. ఆపిల్స్ యూనిట్ –7, యూనిట్ –8లకు బాధ్యత వహిస్తున్న లవిదియా, తన అధికార పరిధిని వ్యక్తిగత లాభాల కోసం వినియోగించడం నైతికతకే కాదు, చట్టానికీ విరుద్ధంగా మారింది.

### అరెస్ట్ అయిన ఐదుగురు - లాభాల కోసం లంచాల ముళ్లలో ప్రయాణం

సీబీఐ అధికారులు అరెస్టు చేసిన ఐదుగురు వ్యక్తుల దృష్టిలో, లాభాల కోసం నియమ నిబంధనలు, నైతికతలేమీ ఉండవు. టాక్సేషన్ కంపెనీకి పని చేసే వైరల్ మెహతా నుంచి, శ్రీకాకుళం, విశాఖ ప్రాంతాల్లో ఉండే మిడిల్మెన్ల వరకు ఈ వ్యవస్థా వ్యాప్తిని చూస్తే, ఇది వ్యక్తిగత పొరపాటు కాదని, మాఫియా స్థాయిలో ప్రణాళికాబద్ధంగా జరుగుతున్న అవినీతి అని స్పష్టం అవుతుంది.

### సీబీఐ మెరుపుదాడులు - నగదు, డాక్యుమెంట్ల స్వాధీనం

ఒకేరోజు 18 ప్రాంతాల్లో సీబీఐ సోదాలు నిర్వహించటం, అవినీతికి వ్యాప్తి ఎంత ఉందో తెలియజేస్తోంది. రూ.69 లక్షల నగదు స్వాధీనం, పలు లావాదేవీల డాక్యుమెంట్లు, డిజిటల్ ఆధారాలు అధికారుల సోదాల ద్వారా వెలుగులోకి వచ్చాయి. ఇదంతా కేవలం ఓ లంచం కేసే కాదు – ఇది ఫినాన్షియల్ ఫ్రాడ్, కంపెనీ లాయల్టీ, ప్రభుత్వ పన్ను విభాగం మధ్య ఏర్పడిన అక్రమ ఐక్యమే.

### న్యాయ విచారణ మొదలు - విచారణలో కీలకమైన ఆధారాలు.

ముంబయిలో పట్టుబడిన సజిదా హుస్సేన్ షా నుంచి ప్రారంభమైన ఈ కేసు, దేశవ్యాప్తంగా సాగుతోంది. కోర్టు ముందు నిందితులను హాజరు పరిచిన తర్వాత, సీబీఐ విచారణ మరింత లోతుగా సాగుతోంది. పన్ను మినహాయింపుల విభాగంలో గతంలో జరిగిన కేసులను పునర్విమర్శ చేసే అవకాశాన్ని అధికారులు పరిశీలిస్తున్నారు.

### ఆదాయపు పన్ను శాఖపై ప్రజల నమ్మకం?

ఈ ఘటన పన్ను శాఖపై ప్రజల విశ్వాసానికి తూటా వేసింది. ప్రజల నుండి వసూలు చేసే పన్నులను స్వప్రయోజనాల కోసం మలచుకోవడం, అవినీతి అధికారులను ప్రోత్సహించడం – ఇవన్నీ పౌరుల నైతికతను దెబ్బతీసే అంశాలు. పన్ను మినహాయింపు పేరుతో జరుగుతున్న అక్రమాలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం కనిపిస్తోంది. దీనిని శుద్ధి చేసే క్రమంలో సిబిఐ చర్యలు ప్రాథమిక పగ్గాలుగా మారాలి. ఈ కేసు ఊహించని స్థాయిలో ఆదాయపు పన్ను శాఖను కుదిపేసింది. ఒక కమిషనర్‌తో ప్రారంభమైన అవినీతి విచారణ, మొత్తం వ్యవస్థను తలకిందులుచేసే స్థాయికి చేరింది. మధ్యవర్తుల ద్వారా ప్రభుత్వ వ్యవస్థను మలచుకునే లాబీలపై సమగ్ర విచారణ జరిపే సమయం ఇది. ప్రజా ధనం, ప్రజల విశ్వాసం రక్షించాలంటే – ఈ కేసు ఒక్కడిపై కాదు, వ్యవస్థపై న్యాయ విచారణ జరగాలి.



# ఇసుక పేరిట కోట్ల దోపిడి

**పట్టా పాస్ బుక్ పాయింట్‌గా చిన్నమండవ**

**ప్రభుత్వ ఆదాయానికి పిడుగు - అధికారుల మౌనమే ఆధారం**

**ట్రాక్టరు కు వెయ్యి - ఖజానాకు నష్టం కోట్లలో..**

**డిప్యూటీ సీఎం నియోజకవర్గంలో ఇసుక దందా - ప్రజల మర్మబేధన**

**చింతకాని - మహా :** ఖమ్మం జిల్లా చింతకాని మండలం పరిధిలోని చిన్నమండవ గ్రామంలో 'పట్టా పాస్ బుక్' అనేది ఇప్పుడు అక్రమ ఇసుక రవాణాకు అడ్డాగా మారింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇసుక రవాణా చేయాలంటే ఖచ్చితంగా మైనింగ్ శాఖ అనుమతులు తీసుకోవాలి. కానీ ఇక్కడ పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉంది. అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు గ్రామస్థుల పాస్ బుక్లను అడ్డం పెట్టుకొని ఇసుకను వెయ్యి రూపాయల చొప్పున ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా తరలిస్తున్నారు. ఒక్కోరోజు వందల ట్రాక్టర్లు ఇసుక తరలింపులో పాల్గొంటున్నాయి. ఒక్కో ట్రాక్టరుకు రూ.1000 చొప్పున వసూలు చేస్తూ ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయాన్ని ప్రైవేటు వ్యక్తులు దోచుకుంటున్నారు. ఈ లావాదేవీల ద్వారా నెలకి కోట్ల రూపాయల కట్టె గాలిలో కలిసిపోతోంది. ఈ దందాలో కొంతమంది రాజకీయ నాయకులు, వారిని ఆశ్రయించిన అధికారుల ప్రమేయం ఉన్నట్లు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. చిన్నమండవ గ్రామంలో జరిగే ఈ అక్రమ రవాణా స్థానిక పోలీస్, తహసీల్దార్, మైనింగ్ అధికారుల దృష్టికి చేరకుండా ఎలా సాగుతోందనేది పెద్ద ప్రశ్న. రోజూ అనేక ట్రాక్టర్లు రహదారులపై తిరుగుతుంటే, అధికార యంత్రాంగం స్పందించకపోవడం వెనుక ఉన్న మౌన ఒప్పందాలను ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఈ దందా డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క నియోజకవర్గంలోనే జరుగుతుండటంతో ప్రజల విశ్వాసం తీవ్రంగా దెబ్బతింటోంది. ఇసుకను నిర్వాకంగా తవ్వడం వల్ల భూగర్భ జలాల వనరులు దెబ్బతింటున్నాయి. గ్రామాల వద్ద నీటి మట్టం తీవ్రంగా తగ్గిపోతుండటం, వ్యవసాయం నీటి కొరతను ఎదుర్కొనడం, వేసవికాలంలో తాగునీటి కోసం ప్రజలు తలలు పట్టుకునే పరిస్థితి – ఇవన్నీ అక్రమ ఇసుక తవ్వకాలు తెచ్చే ప్రతికూల ఫలితాలు. ఇప్పుడు చర్యలు తీసుకోకపోతే భావితరాల భద్రతకే ముప్పు పొంచి ఉంది. ఇసుక రవాణా పేరుతో జరుగుతున్న లావాదేవీల వెనుక ఉన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, కేవలం దండనలతో కాకుండా క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఎన్నికల సమయంలో 'పారదర్శక పాలన' అంటూ ఇచ్చిన హామీలు, ఈ అక్రమాల పట్ల ప్రభుత్వ స్పందన చూసినప్పుడు ప్రజలకు మోసం అయిన భావన కలుగుతోంది. చిన్నమండవ ఉదంతం తెలంగాణ లో నెలకొన్న ఇసుక మాఫియా తీరును ప్రతిబింబిస్తోంది. ప్రజల ఆస్తిని కొంతమంది వ్యక్తిగత సంపాదనకు వాడుకుంటూ, ప్రభుత్వ ఖజానాకు భారీ నష్టం కలిగిస్తున్నారు. దీనిపై విచారణ కమిటీ ఏర్పాటు చేసి, అసలు విషయాలను వెలుగులోకి తీసుకురావాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. లేకపోతేం ''లాభసాటి మౌనం'' అనే ఆరోపణల నుండి అధికార యంత్రాంగం తప్పించుకోలేకపోతుంది.